క్లుప్తంగా

సచివాలయ సిబ్బందిపై ఫిర్యాదు



వేచివున్న గ్రామస్తులు

కొత్తూరు: మండలంలోని పారాపురం సచివాలయం సిబ్బంది మంగళవారం ఉదయం 11 గంటల వరకు ఎవరూ రాలేదని ఎంపీడీఓ నీరజకు గ్రామస్తులు కొంతమంది ఫిర్యాదు చేశారు. తలుపులు తీయకపోవడంతో బయటే నిరీక్షించారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సచివాలయాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. అప్పటికే సిబ్బంది విధుల్లో ఉన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకాకతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాళం అందుబాటులో లేకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని ఎంపీడీఓ తెలిపారు.

యూరియా అందజేయాలి



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సారవకోట: మండలంలోని రైతులు యూరియా అందక ఇబ్బంది పడుతున్నారని, యూరియా కొరత లేకుండా చూడాలని టీడీ రవికుమార్‌కు వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందించారు. ప్రస్తుతం వరి పంటకు యూరియా వేయాల్సి ఉందన్నారు. రైతు సేవా కేంద్రాల నుంచి యూరియా సరఫరా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, కొండాల బాబూరావు, ఇప్పి షణ్ముఖరావు, సాధు సతీష్, కోరుకొండ శంకరబాబు, సాగిపల్లి దండాశి, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందరరావు, నిక్కు రాజశేఖర్, గెల్లంకి వెంకటరావు, కాళ్ల సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లాలోనే కొనసాగించాలి



ఎల్.ఎన్.పేటలో రెడ్డి శాంతికి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హిరమండలం: ఎల్.ఎన్.పేట మండలాన్ని శ్రీకాకుళం జిల్లాలోనే కొనసాగించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే పలాస జిల్లాలో పాతపట్నం నియోజకవర్గాన్ని కలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే టెక్కలి రెవెన్యూ డివిజన్‌లో పాతపట్నం మండలం ఉండడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎల్.ఎన్.పేట మండలం నుంచి టెక్కలి, పలాస వెళ్లాలంటే మూడు, నాలుగు గంటల సమయం ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎల్.ఎన్.పేట మండల కేంద్రానికి వచ్చిన పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

గోవిందరావుకు అభినందన



గోవిందరావును అభినందిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: నరసన్నపేట పంచాయతీ దేశవానిపేటకు చెందిన ముద్దాడ గోవిందరావును వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పార్టీ ఇటీవల నియమించింది. పోలాకి మండలంలోని మబగాంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ కృష్ణచైతన్యను గోవిందరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గోవిందరావును కృష్ణచైతన్య సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థి విభాగాన్ని, పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి అర్హుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ లత తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. బోటనీ, కామర్స్, హిస్టరీ విభాగాల్లో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ ధ్రువపత్రాల (ఒరిజినల్స్)కు జిరాక్స్‌లు జత చేసి పని వేళల్లో బుధవారంలోగా అందజేయాలన్నారు. గురువారం మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పీహెచ్‌డీ, ఎన్‌ఈటీ, ఎస్‌ఈటీ పాసైన వారికి తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు.



ఆమదాలవలస: ఓవర్ బ్రిడ్జి సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, చిత్రంలో కేవీజీ సత్యనారాయణ, దుంపల లక్ష్మణరావు



నరసన్నపేట: వైఎస్సార్ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, నాయకులు

జన హృదయనేత.. వైఎస్సార్

జనహృదయ నేత, సంక్షేమ, అభివృద్ధి ప్రదాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్ అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమానికి హాజరై వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి పేదలకు దుస్తులు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్సార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. జలయజ్ఞం పేరుతో రైతు గుండెల్లో అపర భగీరథుడిగా, ఆరోగ్యశ్రీతో పేదల ఊపిరిగా, అభివృద్ధిని చేతల్లో చూపించిన నాయకుడిగా జనం గుండెల్లో నిలిచి ఉన్నారని వక్తలు కొనియాడారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: పాతపట్నం ఆస్పత్రి కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: ఓవర్ బ్రిడ్జి సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, పార్టీ శ్రేణులు



జలుమూరు: కొమనాపల్లి వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పొందూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



కొత్తూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు



బూర్జ: మదనాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



సారవకోట: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మెళియాపుట్టి: తూముకొండలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గిరిజన మహిళలు, నాయకులు



నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీగా వస్తున్న నాయకులు, కార్యకర్తలు



ఆమదాలవలస: లెప్రసీ కాలనీలో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, నాయకులు



మెళియాపుట్టి: ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ మండల కన్వీనర్ జయమునిరావు



పోలాకి: గాతలవలసలో వైఎస్సార్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న పార్టీ నాయకులు



జలుమూరు: గంగాధరపేట వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



సరుబుజ్జిలి: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

వినాయక లడ్డూ వేలం



సరుబుజ్జిలి: వినాయక లడ్డూని దక్కించుకున్న కోటేశ్వరరావు

సరుబుజ్జిలి: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మతలబుపేట గ్రామంలో మంగళవారం వినాయక లడ్డూ వేలం పాట నిర్వహించారు. లడ్డూని గ్రామానికి చెందిన నూక కోటేశ్వరరావు రూ.12 వేలకు దక్కించుకున్నారు. ఈయన గత ఏడేళ్ల నుంచి వరుసగా లడ్డూను దక్కించుకున్నారు.



మెళియాపుట్టి: వినాయక లడ్డూతో వెంకటరావు

పట్టుపురంలో..

మెళియాపుట్టి: మండలంలోని పట్టుపురం మెయిన్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన వినాయడు ఏడు రోజులపాటు పూజలందుకున్నారు. మంగళవారం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డూ వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన నంబాళ్ల వెంకటరావు రూ.15 వేలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

కుంకుమార్చనలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

మెళియాపుట్టి: మండలంలోని వసుంధర గ్రామంలో గల పెద్ద వీధిలో 23 అడుగుల ఎత్తైన వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం సామూహిక కుంకుమార్చలు నిర్వహించినట్లు వినాయక విగ్రహ కమిటీ సభ్యులు తెలిపారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైంది?

- ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ



మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ

హిరమండలం: ఎన్నికల సమయంలో ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ విమర్శించారు. ఎల్.ఎన్.పేట మండలంలోని తురకపేట, కొమ్మువలస, లక్ష్మీనర్సుపేట, మోదుగువలస, స్కాట్‌పేట, తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సందర్శించారు. యంబరాం పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికీ నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. క్యాబినేట్ సమావేశంలో ఉద్యోగులకు అందాల్సిన బకాయిలు, పీఆర్సీ, ఐఆర్‌పై కనీసం ప్రస్తావన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 జులై నాటికి 11వ పీఆర్సీ సవరణ గడువు ముగిసిందని, రెండేళ్లు దాటినా గత పీఆర్సీ బకాయి ఊసే లేదని, ఐఆర్ ప్రస్తావనే లేదని, అసలు పీఆర్సీ చైర్మన్ నియామకమే చేయని ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చెత్త రికార్డును మూటగట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం తెచ్చిన 9 రకాల పాఠశాలల విధానం వికటించి దేశంలోనే అత్యధికంగా ఏకోపాధ్యాయ పాఠశాలలున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాల సరాసరి దేశ వ్యాప్త సగటు 46.30 శాతంగా ఉంటే మన రాష్ట్రంలో 50.70 శాతమని ఎన్ఎస్ఓ సర్వే చెబుతుందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిల కోసం రోడ్ మ్యాప్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ఉద్యోగులే కంకణం కట్టుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పి.రామకృష్ణ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- అడుగుకో గుంత
- ప్రయాణికులు అవస్థలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

రహదారుణాలు



కాలువ పనుల కోసం సుభద్రాపురం సమీపంలో తవ్వేసిన పీఎంజీఎస్‌వై రహదారి



పాలవలస సమీపంలో పాడైన ఆర్అండ్‌బీ రహదారి

సరుబుజ్జిలి: కూటమి నాయకుల మాటలకు.. క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అసలు పొంతనే ఉండడం లేదు. రోడ్లన్నీ బాగుచేశామని ఊదరగొట్టారు. పరిస్థితులు చూస్తే అందుకు భిన్నంగా ఉన్నాయి. ఆమదాలవలస నియోజకర్గంలోని ప్రధాన రహదారులను బాగు చేయకపోవడంతో మట్టి రోడ్లను తలపిస్తున్నాయి. రాకపోకలు చేసే సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలోని సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు, ఆమదాలవలస మండలాల్లో 34 ఆర్అండ్‌బీ, 132 పీఆర్, 12 పీఎంజీఎస్‌వై రహదారులున్నాయి. ఇవి 198 కిలో మీటర్ల మేర విస్తరించి ఉన్నాయి.

మరమ్మతులు శూన్యం..

పలు రహదారుల మరమ్మతులకు గ్యారెంటీ కాలం ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో 108, 104 వాహనాలు కూడా గ్రామాల్లోకి రాలేని పరిస్థితి. వైద్య సదుపాయాలు కూడా సక్రమంగా అందడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

తవ్వేశారు.. వదిలేశారు..

అలికాం–బత్తిలి రహదారి నుంచి తమ్మినాయుడుపేట, దకరవలస వరకు గల పీఎంజీఎస్‌వై రహదారిని అప్పట్లో హై లెవెల్ కాలువ పనుల కోసం తవ్వకాలు చేపట్టారు. కాలువ పనులు పూర్తికాకపోవడంతో రహదారిలోని గోతులను కూడా పూడ్చలేదు. రహదారి మొత్తం పెద్ద, పెద్ద గోతులు ఏర్పడి నడవడానికి కూడా వీల్లేని దుస్థితి ఏర్పడింది.



కాలువ పనుల కోసం దకరవలస సమీపంలో తవ్వేసిన సడక్ యోజన రహదారి



ఆమదాలవలస మండలం పొన్నాంపేట వద్ద ఆర్అండ్‌బీ రోడ్డు దుస్థితి

మరమ్మతులు చేయాలి



కూటమి ప్రభుత్వం ఆర్భాటాలు తప్ప.. రహదారుల మరమ్మతుల కోసం ఒక్కపైసా కేటాయించడం లేదు. దీనివలన ప్రధాన రహదారులతోపాటు చిన్న, చిన్న రహదారులు పరిస్థితి కూడా దారుణంగా మారింది. మరమ్మతులు సక్రమంగా చేయక రహదారులు శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షం పడితే చెరువులను తలపిస్తున్నాయి.

– ఎస్ నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు, సరుబుజ్జిలి

రహదారిని పూర్తిచేయాలి



తమ గ్రామానికి నిర్మించిన అంతర్ రహదారిని సగంలో నిలిపేశారు. వర్షం వస్తే నడవలేని పరిస్థితులు ఉన్నాయి. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా వచ్చేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

– ఎం.సూర్యరావు, బుడ్డివలస, సరుబుజ్జిలి మండలం

ప్రతిపాదనలు పంపించాం

కొత్త రహదారులతోపాటు పాతవాటి మరమ్మతుల కోసం అధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. రహదారులకు ఇరువైపులా ఉన్న జంగిల్‌ను కూడా క్లియరెన్స్ చేస్తాం.

– ఆంజనేయ నాయక్, ఆర్అండ్‌బీ జేఈ, సరుబుజ్జిలి

సంక్షిప్తంగా..

చెరువును తలపిస్తున్న రహదారి



మెట్టూరు బిట్-2 ఆర్ఆర్ కాలనీలో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

కొత్తూరు: మండలంలో సోమ, మంగళవారాల్లో భారీ వర్షం కురిసింది. మెట్టూరు బిట్-2, నివగాంలోని పట్నాల వీధి, కొత్తూరులోని కాలేజీ రోడ్డు తోపాటు పలు గ్రామాల్లోని రహదారులపై వర్షం నీరు నిలిచిపోవడంతో చెరువులను తలపిస్తున్నాయి. గ్రామాల్లో మురుగు నీటి కాలువలపై నిర్మాణాలు చేపట్టడం వల్ల వర్షం నీరు కాలువల్లోకి వెళ్లేందుకు అవకాశం లేదు. ఆక్రమణలు తొలగించి, రహదారులను బాగు చేయాలని అధికారులను ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

పంచాయతీల అభివృద్ధిపై దృష్టి

నరసన్నపేట: పంచాయతీల అభివృద్ధికి తొమ్మిది సూత్రాల ప్రాధాన్యతా అంశాలను రాష్ట్ర ప్రభుత్వం పొందుపరిచిందని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ కె.ఎల్.ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చింతు రామారావు, వైస్ ఎంపీపీ చింతల సత్యవతి, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.